అక్టోబర్ మాసం లో ఉద్యాన పంటలలో చేయవలసిన పనులు

పండ్ల తోటలు

మామిడి: మామిడిని ఆశించే ఆకుమచ్చ ,కొమ్మఎండు తెగుళ్ళ నివారణకు 1 గ్రా. కార్బెండాజిమ్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. బెరడు/కాండంతొలిచే పురుగుల నివారణకు రంద్రాలలో ఉన్న పురుగులను ఇనుప చువ్వలతో తీసివేసి డైక్లోరోవాస్ లేదా పెట్రోల్ లో ముంచిన దూది పెట్టి రంద్రాలను బంక మట్టితో మూసి వేయాలి. మామిడి చెట్లకు నీరు పెట్టడం ఆపివేయాలి. చెట్లకు చెదలు ఉంటే వాటిని దులిపి , మొదళ్ళలో క్లోరిపైరిఫాస్ చెట్టు కాండం మొదలులో నేల బాగా తడిచేలా పోయాలి.

బెరడు/కాండంతొలిచే పురుగుల

జామ: ఆశించు తెల్ల సుడిదోమ నివారణకు ట్రైజోఫాస్ 2 మి.లీ. నీటికి కలిపి పిచికారి చేయాలి. పిండి నల్లి నివారణకు అల్లిక రెక్కల పురుగు , అక్షింతల పురుగు బదనికలను తోటల్లో విడుదల చేయాలి.

పిండి నల్లి

సపోట: పక్వానికి వచ్చిన కాయలను తొడిమలతో సహా కోయాలి. వాతావరణంలో తేమ శాతం అధికంగా ఉన్నప్పుడు ఆకుమచ్చ తెగులు ఆశించే అవకాశం ఎక్కువగా ఉంది. ఈ తెగులు ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు ఆకు రాలి దిగుబడి తగ్గుతుంది. దీని నివారణకు లీ. నీటికి 3గ్రా. కాపర్‌అక్సీక్లోరైడ్ కలిపి పిచికారి చేయాలి. ఈ మాసం లో మొగ్గ తొలిచే పురుగు ఆకు గూడు అల్లే పురుగు ఉధృతి ఎక్కువ గా కనిపిస్తుంది. వీటి నివారణకు గోలి పరిమాణం లోని పిందెలపై క్లోరిపైరిఫాస్ 2 మి.లీ./లీ. నీటికి కలిపి ఆకులు , చిగురులు, కొమ్మలు పూర్తిగా తడిచేలా పిచికారి చేయాలి.

ఆకుమచ్చ తెగులు

సీతాఫలం : సీతాఫలంలో తయారైన కాయలను కోయాలి. కాయ తొలుచు ఈగ ఆశించిన , రాలిన కాయలను ఏరి కాల్చి వేయాలి. ఈగ ఆశించిన తోటలలో మిథైల్ యుజినల్ ఎరలను ఏకరకు 4-5 చొప్పున చెట్ల కొమ్మలకు వేలాడదీయాలి.

చీనీ నిమ్మ :- ఆకు ముడుత పురుగును గమనించిన వెంటడే వేప నూనె 10 వేల పి.పి.ఎం. 5 మి.లీ / లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి. పురుగు ఉధృతి కొనసాగినపుడు ప్రొఫెనోపాస్ 50 ఇ.సి. 2 మి.లీ.లు లేదా థయో మిథాక్సామ్ 25 డబ్లూ.జి. 0.3 గ్రా. /లీ.నీటికి కలిపి పిచికారి చేయాలి. పైన చెప్పిన పురుగుల మందులలో ఏదో ఒక దానిని వేప నూనె చల్లిన 7 రోజుల తరువాత పిచికారి చేస్తే పురుగు ఉధృతి తగ్గుతుంది.

దానిమ్మ:- దానిమ్మ తోటలలో కత్తిరింపులు చేసిన పంటకు సిఫారసు మేరకు ఎరువులు వేయాలి. కాపుకు వచ్చిన తోటలలో ప్రతి మొక్కకు సాలీన 30-40 కిలోల పశువుల ఎరువు, 625 గ్రా.నత్రజని, 250 గ్రా. భాస్వరం, 250 గ్రాం.పొటాషియం రెండు దఫాలుగా మొదటి తడికి

ముందు కాయ ఎదిగే దశలలో వేయాలి ఎరువులు వేసి నీటి తడులు ఇవ్వాలి. డ్రిప్ ద్వారా నీరు, ఎరువు అందిస్తే మంచి దిగుబడి వస్తుంది. కొత్తగా వచ్చిన చిగుళ్ళ పైన బాక్టీరియా తెగులు, శిలీంద్ర మచ్చ తెగులు లక్షణాలు గమనిస్తే స్ట్రెప్టోసైక్లిన్ 2.5 గ్రా.+ కాపర్ ఆక్సీక్లోరైడ్ 30 గ్రా. చొప్పున 10 లీటర్ల నీటికి కలిపి పిచికారి చేయాలి.

బాక్టీరియా తెగులు

బొప్పాయి :- బొప్పాయిలో ఆకులపై గోదుమ రంగు మచ్చలు ఏర్పడి , ఆకులు పసుపు రంగుకు మారి రాలిపోతాయి. దీని నివారణకు లీటర్ నీటికి మాంకోజెబ్ 2.5 గ్రా. లేదా క్లోరోథలోనిల్ 2 గ్రా. కలిపి పక్షం రోజుల వ్యవధిలో రెండు ధఫాలుగా పిచికారి చేయాలి.

బొప్పాయిలో ఆకులపై పసుపు

అరటి:- అరటి తోటలలో కలుపు లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసి అవసరాన్ని బట్టి నీటి తడులనివ్వాలి. తల్లి మొక్క చుట్టూ వచ్చే పిలకలను ఎప్పటికప్పుడు తీసి వేయాలి. తెల్ల చక్కెర కేళి రకానికి మూడో ధఫాగా 110 గ్రా. యూరియా , 80 గ్రా . మ్యూరేట్ ఆఫ్ పొటాష్ వేయాలి.

కూరగాయల పంటలు

ఉల్లి:- ఉల్లి లో అవసరాన్ని బట్టి కలుపు తీసి , మట్టిని ఎగ దోయాలి. 10 రోజులకు ఒకసారి నీటి తడులు అందించాలి. ఆకులపై ఉదా రంగు మచ్చలు ఏర్పడి ఎండిపోతే మంకోజెబ్ 3 గ్రాం. లేదా క్లోరోథ లోనిల్ 2.5 గ్రాం. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. అక్టోబర్ చివరి వారంలో రబి పంటకు నారు పోసుకోవాలి.

ఆకులపై ఉదా రంగు మచ్చలు

బీట్ రూట్:- బీట్ రూట్ ను వరుసల మధ్య 45 సెం.మీ. వరుసలలో మొక్కల మధ్య 8-10 సెం.మీ. ఎడం ఉండేలా విత్తుకోవాలి.

చామగడ్డ:- చామగడ్డకు అవసరాన్నిబట్టి నీటి తడులివ్వాలి. పేను బంక సోకితే డైమిథో యేట్ లేదా మెటాసిస్టాక్స్ 2మి.లీ. లీటరు నీటికి కలిపి ఆకుల పైన క్రింది భాగాలు పూర్తిగా తడిచేటట్లు పిచికారి చేయాలి.

పేను బంక

మునగ:- మునుగకు నీటి తడి ఇవ్వాలి. మొక్కలు 75 సెం.మీ. ఎత్తు పెరిగాక చివర్లు త్రుంచి వేయడం వలన పక్క కొమ్మలు బాగా వచ్చి దిగుబడులు బాగా పెరుగుతాయి.

కంద:- కంద లో ఆకరి దఫాగా 33 కిలోల నత్రజని , 72 కిలోల యూరియా ,33 కిలోల పొటాష్ (55 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్) ను మొక్కలకు రెండు వైపులా గుంతలలో వేసి మట్టి కప్పి తేలికపాటి తడినివ్వాలి.

సుగంధ ద్రవ్య పంటలు

మిరప:- ఆలస్యంగా వేసిన మిరపనారును ప్రధాన పొలంలో అక్టోబర్ నెలాఖరుకి నాట్లు పూర్తి చేయాలి. అవసరాన్ని బట్టి గొర్రు , గుంటకతో అంతర కృషి చేసి కలుపు తీయాలి. ఎకరాకు 4-5 లింగాకర్షక బుట్టలు , 10 పక్షి స్థావరాలు ఏర్పాటుచేసి కాయతొలుచు పురుగులను నియంత్రించాలి. ఎకరాకు ఆముదం లేదా గ్రీజు పూసిన 20 పసుపు రంగు అట్టలను అమర్చి తెల్లదోమ ఉనికిని కనిపెట్టాలి. నాట్లు వేసిన సూటి రకాలను (65 కిలోల యూరియా ,20 కిలోల పొటాష్), సంకర రకాలను (100 కిలోల యూరియా , 30 కిలోల పొటాష్) సిఫారస్ మేరకు ఎరువులు వేసుకోవాలి. అవసరాన్ని బట్టి నీటి తడులివ్వాలి.

లింగాకర్షక బుట్టలు

అల్లం:- అల్లంలో తెగులు సోకని మొక్కలను గుర్తించి విత్తిన సేకరణ కోసం ఎంపిక చేసుకోవాలి. కాండం పొలుసు పురుగు నివారణకు డైమిథోయేట్ 200 మి.లీ./100 లీ.ల నీటికి కలిపి పిచికారి చేయాలి. దుంపకుళ్ళు తెగులు ఆశించిన మొక్కలను దుంపలను పూర్తిగా ఏరి నాశనం చేసి రెడోమిల్ 1 గ్రా. లేదా కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా./ లీటర్ నీటికి కలిపి నేలంతా తడిచేలా చేయాలి.

దుంపకుళ్ళు తెగులు

పసుపు:- పసుపు పంట పెరుగుదలకు నెలలో తేమ సంరక్షణకు కలుపుతీతతో అంతర కృషి చేయాలి రెండో బాగం ఎరువు వేప పిండితో కలిపి వేసుకోవాలి. దుంప ఈగ/కుళ్ళు నివారణకు ముందస్తు జాగ్రత్త చర్యగా ఒక కిలో ట్రైకోడెర్మావిరిడి, ఒక కిలో సుడోమోనాస్, 200 కిలోల వేప పిండి లో కలిపి నెలలో తేమ ఉన్నప్పుడు మొక్కల మొదళ్లలో వేయాలి.

పూల తోటలు

గులాబీ:- గులాబీలో పూలు కావలసిన సమయాన్ని బట్టి సుమారు 42-45 రోజులకు కొమ్మలను కత్తిరించాలి. కత్తిరించిన వెంటనే బోర్డో పేస్టును పూయాలి.

కొమ్మలను కత్తిరించాలి

చామంతి:- చామంతిలో కలుపు తీయాలి. ఎండుటాకులు పరిచి మల్చింగ్ చేయాలి. పేను బంక నివారణకు 2 మి.లీ. కు డైమిథోయేట్ లేదా 1.6 మి.లీ. మోనోక్రోటోఫాస్ ,నల్లమచ్చ నివారణకు 3 గ్రా. మాంకోజేబ్ లీ. నీటికి కలిపి పిచికారి చేయాలి.

పేను బంక

బంతి: బంతిలో నీరు పెట్టిన మరుసటి రోజు పూలు కోయటం వల్ల ఎక్కువ కాలం పూలు తాజాగా ఉంటాయి. ఆకుమచ్చ నివారణకు మంకోజేబ్ 2-5 గ్రా. లేదా కార్బెండాజిమ్ 1 గ్రా./ లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

బంతిలో ఆకుమచ్చ

ఉద్యాన సంచాలకులు